



# మన దునియా

RNI Number
TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం



రిపోర్టర్లు కావలెను
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న
మన దునియా
మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాలు, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేయుటకు అవకాశం కల్పిస్తోంది.
రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9490056011,9603969335



సంపుటి : 3 | సంచిక : 248 | మార్చ్ 27 శుక్రవారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-


# సంచలనం మణుగూరులో ఇసుక మాఫియా దూకుడు




"గోదావరిని గుల్ల చేస్తున్న ఇసుకాసురులు... ప్రభుత్వాన్ని సవాల్ చేస్తున్న మాఫియా!"

## మార్కాపురం బస్సు ప్రమాదంపై సీఎం రేవంత్ విచారం.. అధికారులకు కీలక ఆదేశాలు

ఏపీలోని మార్కాపురం జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో 12 మంది సజీవ దహనం కావడం, పలువురు తీవ్రంగా గాయపడటం పట్ల ఆయన తీవ్ర విచారం వెలిబుచ్చారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ప్రమాదానికి గురైన బస్సు తెలంగాణలోని నిర్మల్ నుంచి నెల్లూరుకు






## ఏపీ బస్సు ప్రమాదంపై రాష్ట్రపతి దిగ్భ్రాంతి

**మన దునియా,ఆంధ్ర ప్రదేశ్మార్కాపురం:మార్చి 26**

మార్కాపురం జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే.. మాజీ సీఎం జగన్ రెడ్డి కూడా తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారికి తక్షణమే మెరుగైన వైద్యం అందించాలని, బాధిత కుటుంబాలకు తగిన ఆర్థిక సహాయం ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## ఇరాన్ నుంచి మాకు గిఫ్ట్ వచ్చింది... 10 చమురు ట్యాంకర్లను పంపించింది: ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్య



ఇరాన్ నుంచి తమకు పెద్ద గిఫ్ట్ వచ్చిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఇరాన్ 10 చమురు ట్యాంకర్లను పంపించిందని ఆయన తెలిపారు. హర్మ్యాజ్ జలసంధి గుండా వీటిని పంపించిందని ఆయన పేర్కొన్నారు. ఈ జలసంధి వద్ద ఇరాన్ ఎలాంటి టోల్ ఛార్జీని వసూలు చేయలేదని అన్నారు. ఇరాన్‌తో చర్చలు కొనసాగుతున్నట్లు

## అసెంబ్లీని నడపలేక రేవంత్ రెడ్డి ప్రభుత్వం క్రీడాపోటీల ఎత్తుగడ వేసింది: కేటీఆర్

ప్రభుత్వం సభను నడపలేక క్రీడా పోటీల ఎత్తుగడ వేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. అసెంబ్లీ లాబీల్లో ఆయన పిచ్చాపాటిగా మాట్లాడుతూ, సభలో కీలకమైన అంశాలపై చర్చను పక్కన పెట్టేందుకు ప్రభుత్వం ఆటల పోటీలకు తెరతీస్తోందని విమర్శించారు. ఇరిగేషన్ వంటి కీలక పద్దులపై చర్చలు కొనసాగుతుండగా ఆటల పోటీలు ఎందుకని ప్రశ్నించారు.ఇదే అంశాన్ని తాను అసెంబ్లీ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లానని, కానీ ఆయన వద్ద సమాధానం లేదని అన్నారు.



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## అసెంబ్లీని నడపలేక రేవంత్ రెడ్డి ప్రభుత్వం క్రీడాపోటీల ఎత్తుగడ వేసింది: కేటీఆర్

ప్రభుత్వం ప్రజాసమస్యలపై బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. కీలకమైన అంశాలపై చర్చలు జరగాల్సిన సమయంలో ప్రజాప్రతినిధులు మైదానాలలో ఆటలు ఆడుతుంటే ప్రజలు ఏమనుకుంటారని ప్రశ్నించారు. ఈ నెల 28, 29 తేదీల్లో ప్రభుత్వం క్రీడాపోటీలను నిర్వహించాలని నిర్ణయించిందని, కీలక అంశాలపై చర్చ సమయంలో ఇది సరికాదని అభిప్రాయపడ్డారు.అసెంబ్లీ సమావేశాలను ఆటలపోటీల వంటి కార్యక్రమాల పేరుతో వృథా చేయడమేమిటని ఆవేదన వ్యక్తం చేశారు. పద్దులపై చర్చకు సమయం కేటాయించకుండా సభా సమయాన్ని క్రీడలకు కేటాయించడం అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు. ప్రతిపక్షాల ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక క్రీడాపోటీలు నిర్వహిస్తున్నారని ఎద్దేవా చేశారు.

## కాంగ్రెస్ పార్టీ నాకు మంత్రి పదవి ఇచ్చింది, 5 సీబీఐ కేసులు కూడా పెట్టింది: సబితా ఇంద్రారెడ్డి



తెలంగాణ రాష్ట్ర మంత్రి సీతక్కపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శాసనసభలో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తనకు కాంగ్రెస్ పార్టీ చేసిన మంచితో పాటు చెడును కూడా చెబుతానని అన్నారు. తాను కాంగ్రెస్ పార్టీకి ఎంతో సేవ చేశానని, ఆ పార్టీ తనకు మంత్రి పదవి ఇచ్చిందని, అలాగే 5 సీబీఐ కేసులు కూడా పెట్టిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.సీతక్క... కేసీఆర్ కుటుంబాన్ని, తనను పదేపదే తిడుతున్నారని ఆరోపించారు. అలా చేస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతోషపడతారేమో... అందుకే తమను లక్ష్యంగా చేసుకున్నట్లుగా ఉందని విమర్శించారు. సీతక్క కాంగ్రెస్ పార్టీలోనే పుట్టి పెరిగినట్లు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు.తన మీద రేవంత్ రెడ్డి కామెంట్ చేసేవరకు తాను ఎప్పుడూ కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడలేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు ఆ పార్టీకి మేం సేవలు చేయలేదా అని ప్రశ్నించారు. పార్టీ చేసిన మంచితో పాటు చెడును కూడా చెబుతామని అన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబాన్ని దెబ్బతీయడానికి తనపై ఐదు సీబీఐ కేసులు పెట్టారని ఆరోపించారు. ఆ రోజు తాను ఒక్కమాట మాట్లాడలేదని అన్నారు. తనకు టిక్కెట్ ఇవ్వని సమయంలోనూ మాట్లాడలేదని తెలిపారు.వ్యక్తిగతంగా తమను లక్ష్యంగా చేసుకోవడానికి వారికి చాలా వేదికలు ఉన్నాయని, కానీ శాసనసభలో ప్రజాసమస్యలపై మాట్లాడుదామని అన్నారు. ఈరోజు ముఖ్యమంత్రి తన గురించి మాట్లాడారని, అందుకే తాను కాంగ్రెస్ గురించి మాట్లాడవలసి వస్తోందని అన్నారు.

## పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల బరిలో బీజేపీ నుంచి ఆర్జీ కర్ మృతురాలి తల్లి పోటీ

పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో, బీజేపీ 19 మంది అభ్యర్థులతో మూడవ జాబితాను విడుదల చేసింది. 2024లో కోల్‌కతాలోని ఆర్జీ కర్ ఆసుపత్రిలో హత్యాచారానికి గురైన ట్రైనీ డాక్టర్ తల్లికి బీజేపీ టిక్కెట్ ఇచ్చింది. ఆమెను పానీహాటి అసెంబ్లీ నియోజవర్గం నుంచి బీజేపీ బరిలోకి దింపుతోంది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తాను బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నట్లు తెలిపారు. తాను గెలిస్తే పానిహటీ ప్రజలు గెలిచినట్లేనని ఆమె అన్నారు. నిరసనలు తెలపడం మరిచిపోయినవారి కోసం తాను గొంతుకనవుతానని అన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి, ప్రజలకు సేవ చేయడానికి తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో పోటీ చేయడం గర్వకారణం కాదని, అది ఒక బాధ్యత అన్నారు.తాను ప్రజలకు సేవచేయగలిగితే తన కూతురు సంతోషిస్తుందని అన్నారు. పశ్చిమబెంగాల్ అంతటా కమలం వికసించాలని ఆకాంక్షించారు. తృణమూల్ కాంగ్రెస్ పార్టీని కూకటివేళ్లతో పెకిలించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.2024 ఆగస్ట్ 9న కోల్‌కతాలోని ఆర్జీ కర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో రాత్రి విధుల్లో ఉన్న 31 సంవత్సరాల పీజీ విద్యార్థినిపై హత్యాచారం జరిగింది. ఈ సంఘటనపై దేశ వ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. బెంగాల్‌లో నెలకు పైగా వైద్యుల నిరసనలు కొనసాగాయి. హత్యాచారం కేసు దర్యాప్తుపై బాధితురాలి తల్లిదండ్రులు అసంతృప్తి వ్యక్తం చేశారు. సాక్ష్యాలను తారుమారు చేశారని ఆరోపించారు. ఇటీవలే వారు బీజేపీలో చేరారు.ఆర్జీ కర్ బాధితురాలి తల్లి బీజేపీ నుంచి పోటీ చేయడంపై తృణమూల్ కాంగ్రెస్ స్పందించింది. ఎన్నికల్లో పోటీ చేసే ప్రజాస్వామ్య హక్కు ఆమెకు ఉందని పార్టీ సీనియర్ నేత కునాల్ ఘోష్ అన్నారు. తన కుమార్తె కేసును సీబీఐ సరిగ్గా దర్యాప్తు చేయలేదని ఆరోపించిన ఆమె, ఆ తర్వాత బీజేపీలో ఎందుకు చేరారో చెప్పాలని ప్రశ్నించారు. కాగా, పశ్చిమబెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు దశల్లో పోలింగ్ జరుగుతుంది. మే 4న ఓట్లు లెక్కింపు జరగనుంది.



# సంచలనం మణుగూరులో ఇసుక మాఫియా దూకుడు

మన దునియా,మణుగూరు:మార్చి 26

**అనుమతులు ఒకచోట... తవ్వకాలు పది చోట్ల!**

మణుగూరు మండలంలో ఇసుక మాఫియా దారుణంగా రెచ్చిపోతోంది. అధికారికంగా ఒకే సర్వే నంబర్‌కు అనుమతులు తీసుకుని, వాస్తవానికి పలు ప్రాంతాల్లో యథేచ్ఛగా ఇసుక తవ్వకాలు జరుపుతూ ప్రభుత్వాన్ని బహిరంగంగా సవాల్ చేస్తున్న పరిస్థితి నెలకొంది. కాగితాల మీద ఒకటి, నేలమీద మరోటి జరుగుతుండటంతో భారీ మోసం బయటపడుతోంది.

**గోదావరిలో రాత్రి యుద్ధం... యంత్రాల గర్జన!**

గోదావరి నది ఒడ్డు వద్ద రాత్రింబవళ్లు ఎక్స్‌కవేటర్లు గర్జిస్తున్నాయి. నిబంధనలు పూర్తిగా పక్కనపెట్టి భారీ యంత్రాలతో ఇసుకను తవ్వడం వల్ల నది గర్భం గుల్ల అవుతోంది. నది సహజ ప్రవాహం దెబ్బతినడంతో భవిష్యత్తులో తీవ్రమైన పర్యావరణ విపత్తుకు దారితీసే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**మాఫియాకు కోట్ల కాసులు... ప్రభుత్వానికి ఖాళీ ఖజానా!**

అక్రమ ఇసుక రవాణా కారణంగా ప్రభుత్వానికి కోట్ల రూపాయల ఆదాయం కోల్పోతున్నట్టు అంచనా. అధికారికంగా అమ్మకాలు జరగాల్సిన ఇసుకను బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు విక్రయిస్తూ దళారులు కోట్లలో లాభాలు దండుకుంటున్నారు. ఒకవైపు ప్రజల సొమ్ము పోతుంటే, మరోవైపు మాఫియా నోట్లలో తేలుతోంది.

**అధికారుల మౌనం... వెనక ఏం జరుగుతోంది?**

ఇంత పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నా సంబంధిత శాఖలు స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. కొందరు అధికారుల సహకారంతోనే ఈ దందా నడుస్తోందనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. తనిఖీలు కేవలం పేరుకే జరుగుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**గ్రామాలపై మాఫియా దెబ్బ... రోడ్లు చిత్తు, నీళ్లు క్షీణం!**

రోజూ వందల సంఖ్యలో ఇసుక లారీలు తిరగడంతో గ్రామీణ రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయి. దుమ్ము, కాలుష్యం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భూగర్భ జలాలు పడిపోవడంతో తాగునీటి సమస్య కూడా తీవ్రమవుతోంది.

**లారీలు దూసుకెళ్తే ప్రాణాలు పణంగా!**

అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీలు వేగంగా ప్రయాణించడం వల్ల రోడ్లపై ప్రమాదాలు పెరుగుతున్నాయి. స్కూల్ పిల్లలు, వృద్ధులు రోడ్డు దాటడమే సాహసం అవుతోంది. ఎలాంటి నియంత్రణ లేకుండా లారీలు తిరుగుతున్నాయి.

**గోదావరి భవిష్యత్తు ప్రమాదంలో!**

ఇలాగే నిర్బంధం లేకుండా ఇసుక తవ్వకాలు కొనసాగితే గోదావరి నది పూర్తిగా తన సహజ రూపాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది. నది ఒడ్డు కుంగిపోవడం, వరదల ప్రభావం పెరగడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**ప్రజల ఆగ్రహం... వెంటనే చర్యలు తీసుకోండి!**

ఇసుక మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. ప్రత్యేక దాడులు నిర్వహించి అక్రమ తవ్వకాలను పూర్తిగా అరికట్టాలని కోరుతున్నారు.

**"ఇంకా ఆలస్యం చేస్తే... గోదావరి ఖాళీ!"**

ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు మేల్కొని కఠిన చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో గోదావరి నది ఖాళీ కావడం ఖాయం అనే భయం వ్యక్తమవుతోంది.

"ఇసుక దందాకు ఫుల్ స్టాప్ వేయాలంటే... కఠిన చర్యలే ఒక్కటే మార్గం!"

## మార్కాపురం బస్సు ప్రమాదంపై సీఎం రేవంత్ విచారం.. అధికారులకు కీలక ఆదేశాలు

(మొదటి పేజీ తరువాయి)

వెళ్తుండటంతో సీఎం రేవంత్ రెడ్డి వెంటనే స్పందించారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును ఆదేశించారు. మృతులు, గాయపడిన వారి వివరాలను తెలుసుకునేందుకు ఏపీ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. గాయపడిన వారికి సాధ్యమైనంత ఉత్తమ వైద్య సంరక్షణ అందేలా చూడాలని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సీఎస్ రామకృష్ణారావు వెంటనే ఏపీ సీఎస్‌తో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

**అసలేం జరిగిందంటే..**

ఇవాళ ఉదయం సుమారు 6:30 గంటల సమయంలో మార్కాపురం సమీపంలోని రాయవరం వద్ద ఈ ఘోర ప్రమాదం జరిగింది. హరికృష్ణ ట్రావెల్స్‌కు చెందిన ప్రైవేట్ బస్సు ఒక క్వారీ సమీపంలో టిప్పర్ ట్రక్కును బలంగా ఢీకొట్టింది. ఢీకొన్న వెంటనే రెండు వాహనాల్లోనూ భారీగా మంటలు చెలరేగాయి. ప్రమాద సమయంలో బస్సులో సుమారు 35 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. ఈ దుర్ఘటనలో బస్సు, టిప్పర్ రెండూ పూర్తిగా దగ్ధమయ్యాయి. 12 మంది ప్రయాణికులు మంటల్లో చిక్కుకుని అక్కడికక్కడే సజీవ దహనం అయ్యారు. మరో 22 మంది తీవ్రంగా గాయపడ్డారు.

**టీపీసీసీ అధ్యక్షుడి సంతాపం**

ఈ ప్రమాదంపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కూడా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నిర్మల్ నుంచి వింజమూరు వెళ్తున్న బస్సు ప్రమాదానికి గురై, ప్రయాణికులు సజీవ దహనం కావడం అత్యంత బాధాకరమని అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని ప్రకటించి, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## ఇరాన్ నుంచి మాకు గిఫ్ట్ వచ్చింది... 10 చమురు ట్యాంకర్లను పంపించింది: ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్య

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. హర్మూజ్ మీదుగా వస్తున్న ఆయా ట్యాంకర్లపై పాకిస్థాన్ జెండాలు ఉన్నట్లు వెల్లడించారు.పశ్చిమాసియాను స్వాధీనం చేసుకోవాలని ఇరాన్ భావించిందని, కానీ తాము అడుగుపెట్టేసరికి వారికి కష్టంగా మారిందని ట్రంప్ అన్నారు. ఖతార్, సౌదీ అరేబియా, యూఏఈ, కువైట్, ఒమన్ దేశాలను ఇరాన్ లక్ష్యంగా చేసుకుందని ఆరోపించారు. పశ్చిమాసియాను స్వాధీనం చేసుకోవడానికి ఇరాన్ వద్ద పక్కా ప్రణాళిక ఉందని పేర్కొన్నారు. అందుకే ఆ దేశాల పైకి క్షిపణులను ప్రయోగించిందని అభిప్రాయపడ్డారు. గల్ఫ్ దేశాల పైకి ఇరాన్ ప్రయోగించిన క్షిపణుల్లో కొన్ని యుద్ధం ప్రారంభానికి చాలాకాలం ముందే గురిపెట్టి ఉన్నాయని ట్రంప్ అన్నారు. ఆయుధాలను లోడ్ చేసి దాడులకు సిద్ధంగా ఉంచిందని ఆరోపించారు. అయితే అమెరికా దాడి నేపథ్యంలో అంతా నిర్వీర్యమైందని అన్నారు.

ఒప్పందం కుదిరే అవకాశాలు ఉన్నాయి ఇరాన్, అమెరికా మధ్య ఒప్పందం కుదిరే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయని ట్రంప్ ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్ అన్నారు. యుద్ధాన్ని నిలిపివేసేందుకు రూపొందించిన పదిహేను పాయింట్ల ప్రణాళికను ఇరాన్ ముందు ఉంచినట్లు అమెరికా వెల్లడించింది. ఒప్పందం కుదురుతుందని, ఉద్రిక్తతలు తగ్గుతాయని స్టీవ్ విట్కాఫ్ అభిప్రాయపడ్డారు.



మన దునియా
RNI Number
మన అక్షరం - మన ప్రపంచం
మార్చ్ । శుక్రవారం । 27 । 2026



# మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ సంఘంపై తప్పుడు ఆరోపణలు

- ఆదివాసి గిరిజన చట్టాలకు జీవోలకు విరుద్ధంగా పనిచేస్తున్న కాంగ్రెస్, టిడిపి పార్టీ అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య పై చర్యలు తీసుకోవాలని
- మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ మంగపేట మండల అధ్యక్షుడు తాటి నాగరాజు డిమాండ్

**మంగపేట మార్చి 26: మన దునియా న్యూస్**

ములుగు జిల్లా మంగపేట మండలంలోని కొమురం భీమ్ విగ్రహం వద్ద మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ సంఘం డిమాండ్ కు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యనయ్య అనే వ్యక్తి మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నాం పద్మూర్ రెవెన్యూ గ్రామం శివారు సర్వేనెంబర్ 95,96,లో ముక్తి పొట్టి ముక్తి బుచ్చయ్య ముక్తి పాపయ ఆదివాసి గిరిజన పట్టా భూములలో ఎన్టీఆర్ విగ్రహాన్ని నిర్మించినది సరైనది కాదు గిరిజన పట్టా దారుని వద్ద కొనుగోలు చేయకుండా గిరిజనులను అడగకుండా దౌర్జనంగా మోసం చేసి బెదిరించి ఎన్టీఆర్ విగ్రహం పెట్టడం సరైనది కాదు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యనయ్య కొంతమంది గిరిజనేతరులకు కొమ్ము కాస్తున్నాడు ఎన్టీఆర్ ఏపి రాష్ట్ర ముఖ్యమంత్రిగా 1986 ఐటీడీఏ లు ఎన్టీఆర్ ఏర్పాటు చేయలేదు కొమరం భీం పోరాట ఫలితంగా ఆదివాసులపై పరిశోధన చేసిన హైమాండర్ వలన సలహాలు సూచన వలన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఐటీడీఏలు స్థాపించారు గిరిజన పట్టా భూములు గిరిజన 1/59,1/70, పెసా చట్టం 1998,2011, గిరిజన చట్టాల జోలికి వస్తే ఉరి తీయడం జరుగుతుంది అయ్యోరి యానయ్య మొదటి నుండి గిరిజనులకు గిరిజన చట్టాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాడు సరైంది కాదని మన్య సీమ రక్షణ సమితి డోలు దెబ్బ సంఘం డిమాండ్ చేస్తున్నాం ఈ రాజకీయ పార్టీలు ఆదివాసి గిరిజన ప్రాంతాన్ని గిరిజన జాతుల అభివృద్ధి కాకుండా అడ్డుపడుతున్నారు అయ్యోరి యామయ్యకు కాంగ్రెస్ పార్టీకి ఆదివాసులు అభివృద్ధి చెందడం ఇష్టం లేదు ఎన్టీఆర్ విగ్రహం పెట్టడం వల్లన గంపోనిగూడెం పోయినసారి కురిసిన వర్షాలకు ఇండ్లన్నీ నీట మునిగాయి



అది అయోరి యానయ్యకు తెలియదా మొన్న పంచాయతీ రాజ్ రూరల్ డెవలప్మెంట్ ద్వారా మంజూరైన నిధులు సిసి రోడ్లు ఏ ఒక్క ఆదివాసి గూడెలకు గ్రామాలకు ఇవ్వలేదు ఇట్టి విషయంపై ఏ రోజు ఆదివాసి గుడెలకు గ్రామాల కొరకు మాట్లాడినటువంటి వారు. కొంతమంది గిరిజనేతరులను ఒప్పెయ్యడానికో మెప్పియ్యడానికో గిరిజన చట్టాలను తాకట్టు పెట్టడానికి తప్ప ఏ రోజు ఆదివాసుల పక్షాన మాట్లాడిన దాకా లెవు తను రాజకీయం చేస్తే చేసుకోవాలి ఆదివాసుల జోలికి ఆదివాసుల హక్కుల జోలికి చట్టాల జోలికి వస్తే ఆదివాసి సంఘాలుగా ఊరుకునే ప్రసక్తి లేదు ఈ కార్యక్రమంలో మన్యసీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గొప్ప వీరయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఆక తిరుమలరావు, ప్రధాన కార్యదర్శి తోలేం సుధాకర్, మన్యసీమ నాయకులు పున్నెం రాములు, పెద్దల రాంబాబు, తుడుం దెబ్బ సీనియర్ నాయకులు ఎట్టి సారయ్య, మన్య సీమ మహిళ జిల్లా నాయకురాలు తోలేం సౌమ్య, పుసం సావిత్రి, మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ మంగపేట మండల అధ్యక్షుడు తాటి నాగరాజు, మన్య సీమ మండల నాయకులు జబ్బ నరేష్, కొమరం రవి, తదితరులు పాల్గొన్నారు

# టిప్పర్‌ను ఢీకొన్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు.. మంటల్లో 10 మంది సజీవదహనం!

**మన దునియా ఆంధ్రప్రదేశ్,మార్కాపురం:మార్చి 26**

ఆంధ్రప్రదేశ్‌లోని మార్కాపురం జిల్లాలో ఈరోజు తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 10 మంది ప్రయాణికులు సజీవదహనమయ్యారు. వివరాల్లోక వెళితే.. రాయవరం సమీపంలోని క్వారీల వద్ద ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, టిప్పర్ ఎదురెదురుగా ఢీకొనడంతో భారీ ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో రెండు వాహనాల్లోనూ ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో, బస్సులో ప్రయాణిస్తున్న 10 మంది ప్రయాణికులు బయటకు రాలేక సజీవదహనమయ్యారు. క్షణాల్లోనే అంటుకున్న మంటలు ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం.. హైదరాబాద్ నుంచి ప్రకాశం జిల్లా పామూరు వైపు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, రాయవరం క్వారీల వద్ద వేగంగా వస్తున్న టిప్పర్‌ను బలంగా ఢీకొట్టింది. ఢీకొన్న ధాటికి డీజిల్ ట్యాంక్ పగిలిపోవడంతో క్షణాల్లోనే మంటలు రెండు వాహనాలకు వ్యాపించాయి. మంటల తీవ్రత ఎంత ఎక్కువగా ఉందంటే, ప్రయాణికులు తమ సీట్ల నుండి లేచి బయటకు వచ్చే లోపే బస్సు పూర్తిగా అగ్నికి ఆహుతైపోయింది. ప్రమాద సమయంలో బస్సులో సుమారు 40 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. గాఢ నిద్రలో ఉన్న ప్రయాణికులు ఒక్కసారిగా జరిగిన ఈ ప్రమాదంతో ఉలిక్కిపడ్డారు. కొందరు కిటికీలు పగులగొట్టుకుని ప్రాణాలతో బయటపడగా, లోపల చిక్కుకుపోయిన



10 మంది అక్కడికక్కడే మరణించారు. తీవ్రంగా గాయపడిన మరికొందరి పరిస్థితి విషమంగా ఉందని, మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీపంలోని మార్కాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతదేహాలు పూర్తిగా గుర్తుపట్టలేనంతగా కాలిపోవడంతో వారిని గుర్తించడం పోలీసులకు సవాలుగా మారింది.

# ఈనెల 28 న అమరావతి రాజధానిగా తీర్మానం!

**మన దునియా,అమరావతి: మార్చి 26**

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరో కీలక పరిణామం చోటుచేసుకోనుంది. ఈ నెల 28న రాష్ట్ర శాసనసభ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించనున్నట్లు అధికా రికంగా ప్రకటించారు. ఉదయం 11 గంటలకు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ నోటిఫికేషన్ జారీ చేయడం రాష్ట్ర రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ ప్రత్యేక సమావేశం ప్రధానంగా రాజధాని అంశంపై కీలక నిర్ణయాలకు వేదికగా మారనుందని సమాచారం. ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి ప్రాంతాన్ని ఖరారు చేస్తూ ఇప్పటికే మంత్రి వర్గ సమావేశంలో తీర్మానం ఆమోదం పొందింది. ఈ తీర్మానాన్ని ఇప్పుడు అసెంబ్లీ ముందు ఉంచి ఆమోదం పొందే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. దీని ద్వారా రాజధాని అంశంపై స్పష్టత తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. కేంద్ర ప్రభుత్వం సూచనల మేరకు ఈ ప్రత్యేక అసెంబ్లీ సమావేశం నిర్వహించబ డుతున్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర అభివృద్ధి దిశలో ఒకే రాజధాని అంశాన్ని ముందుకు తీసుకెళ్లడం అవసరమనే భావనతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. గత కొంతకాలంగా రాజధాని అంశంపై వివిధ రాజకీయ చర్చలు, వాదోపవాదాలు కొనసాగుతున్న నేపథ్యం లో ఈ సమావేశం ప్రాధాన్యం మరింత పెరిగింది.



# కామన్‌పల్లి నేతకాని సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక!!

**ఖానాపూర్ ఆర్సి మన దునియా (ప్రతినిధి శరత్) మార్చి:26.**



మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని కామన్‌పల్లి గ్రామంలో నేతకాని సంఘం నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ సంఘ సభ్యుల సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో సంఘం బలోపేతానికి,సభ్యుల సంక్షేమానికి కట్టుబడి ఉండాలని నిర్ణయించారు. సంఘం అధ్యక్షులుగా గంధం చిన్నన్న,ఉపాధ్యక్షులుగా జునుగురు లచ్చన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జనరల్ సెక్రెటరీగా దుర్గం రాజేందర్,జాయింట్ సెక్రెటరీగా జునుగురు వెంకటేష్,సెక్రెటరీగా జునుగురు సుదర్శన్,క్యాషియర్లుగా జునుగురు శ్రీనివాస్,జాడి వెంకటేష్,ప్రచార కార్యదర్శిగా కామెర గంగన్న,సలహాదారులుగా జాడి భానేశ్,తాల్లపెల్లి రాజేష్,జునుగురు గంగన్న,కామెర భానేశ్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు గంధం చిన్నన్న మాట్లాడుతూ..తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధికి,సభ్యుల ఐక్యతకు నిరంతరం కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేతకాని సంఘం సభ్యులు,గ్రామ పెద్దలు మరియు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రామగుండం కమిషనరేట్‌లో సరిపడా ఇంధన నిల్వలు...

**అవసరానికి మించి నిల్వ చేయొద్దు : రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**మన దునియా మార్చి:26.**




రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలో పెట్రోల్, డీజిల్‌కు సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని,ఎలాంటి కొరత లేదని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా స్పష్టం చేశారు. గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ,సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న వదంతుల కారణంగా ప్రజలు ఆందోళనకు గురై ఒకేసారి పెద్ద సంఖ్యలో పెట్రోల్ బంకులకు వెళ్లి వాహనాల్లో ఫుల్ ట్యాంక్‌తో పాటు క్యాన్లు,వాటర్ టిన్‌లలో కూడా ఇంధనం నింపించుకుంటున్నారని తెలిపారు. దీంతో అనవసర రద్దీ ఏర్పడి సరఫరా వ్యవస్థకు అంతరాయం కలుగుతున్నదని పేర్కొన్నారు. రామగుండం కమిషనరేట్ పరిధిలోని అన్ని పెట్రోల్ బంకుల్లో సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని, సరఫరా నిరంతరంగా కొనసాగుతున్నదని చెప్పారు. ఎటువంటి కొరత పరిస్థితి లేదని స్పష్టం చేశారు. ప్రజలు అవసరానికి మించి ఇంధనం నిల్వ చేసుకోవద్దని,అలా చేయడం వల్ల ఇతరులకు ఇబ్బందులు కలుగుతాయని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మకూడదని, నిర్ధారించని సమాచారాన్ని పంచుకోవడం ద్వారా గందరగోళం సృష్టించవద్దని విజ్ఞప్తి చేశారు. కమిషనరేట్‌లో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు అప్రమత్తంగా ఉన్నారని,వదంతులు వ్యాప్తి చేయడం లేదా ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.

# ఈరోజు టేకులగూడెంలో డాక్టర్ తరుణ్ స్పెషల్ క్యాంప్

**మన దునియా, వాజేడు:26**





ఈరోజు పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని టేకులగూడెం గ్రామంలో డాక్టర్ తరుణ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరం నందు 35 మందిని పరీక్షించాలి ఇందులో ఏడుగురు గర్భవతులు పరీక్షలు తగు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగినది గుండె సమస్య ఉన్న చిన్నారి యొక్క రిపోర్ట్స్ పరిశీలించి తగు చూసి ఇవ్వడం జరిగింది బీపీ తక్కువ ఉండుటకు చేయవలసిన పనుల గురించి తీసుకోవాల్సిన ఆహారం గురించి తెలియజేయడం జరిగినది క్రమక్రమంగా తీవ్రత ఎక్కువగా ఉండుటవలన గర్భవతులు దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవాళ్లు చిన్నపిల్లలు సాధ్యమైనంత వరకు ఉదయం పది గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఎండలోకి వెళ్లకుండా ఉండవలసిందిగా తెలియజేయడం జరిగింది అలాగే పలుచటివస్త్రాలు ధరించవలెను ద్రవరూప పదార్థాలు ఎక్కువ తీసుకోవాల్సిందిగా తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో టేకులగూడెం సర్పంచ్ సిహెచ్ బాలకృష్ణ డాక్టర్ తరుణ్ హెచ్ ఈ ఓ వేణుగోపాలకృష్ణ ఫార్మసీ ఆఫీసర్ యాలం సతీష్ హెచ్ ఏ తిరుపతి ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

మన దునియా
RNI Number
మన అక్షరం – మన ప్రపంచం

# ఆపన్నాస్తం కోసం ఎదురు చూపు

**మన దునియా, వాజేడు:26**



ములుగు జిల్లా వాజేడు మండలం పూసూరు గ్రామానికి చెందిన సింగ లక్ష్మీనారాయణం/శీ శీను (లేటు) అనే యువకుడు ది 22/03/2026 ఆదివారం రోజు న మొక్కజొన్న కంకులు విరవడనికి కూలిపనికి వెళ్ళగా అక్కడ విషపూరిత రక్తపింజర పాము కాటికి గురై ఇప్పటికే ఒక లక్ష ఇరవై వేలు ఇంకా 1,50,000 ఖర్చు అయ్యే అవకాశం ఉన్నందున దాతలు మానవతా దృక్పథంతో స్పందించి ఎవరికి తోచినంత వారు సాయం చేయగలను వారి యొక్క ఫోన్ పే నెంబర్ 9493895215

# జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేసి వైద్య సిబ్బంది



**మన దునియా,వరంగల్ జిల్లాచెన్నారావుపేట:మార్చి 26**



చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేసి వైద్య సిబ్బంది హాజరును పరిశీలించారు. కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవలను సమీక్షించి, రోగులకు అందుతున్న చికిత్స విధానంపై ఆరా తీశారు. ఔషధ నిల్వలను పరిశీలించి, అవసరమైన మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా వైద్య మరియు ఆరోగ్యాధికారి డాక్టర్ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండ జాగృతి హాస్పిటల్‌లో దారుణం




**మన దునియా,వరంగల్;మార్చి 26**

డెలివరీ కోసం ఆసుపత్రికి వచ్చిన ఓ గర్భిణి మృతి చెందిన ఘటన స్థానికంగా తీవ్ర ఆందోళనకు దారి తీసింది.వివరాల్లోకి వెళ్తే హన్మకొండ బాలసముద్రం దగ్గర ఉన్న జాగృతి హాస్పిటల్ కి డెలివరీ కోసం జాగృతి హాస్పిటల్ కు వచ్చిన పేషెంట్ అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందింది.కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వకుండా, ఆమెను మరో ఆసుపత్రికి తరలించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.అనంతరం అక్కడి నుంచి మృతదేహాన్ని ఎంజీఎం ఆసుపత్రి కు తరలించారు.ఈ ఘటనపై ఆగ్రహంతోమృతురాలి కుటుంబ సభ్యులు, బంధువులు పెద్ద ఎత్తున జాగృతి హాస్పిటల్‌కు చేరుకున్నారు. ఆసుపత్రి ముందు ధర్నా చేయడానికి సిద్ధమవుతున్నారు. ఉద్రిక్త పరిస్థితులు నెలకొనే అవకాశం ఉంది.ఇదిలా ఉండగాపరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో జాగృతి హాస్పిటల్ యాజమాన్యం ఆసుపత్రికి తాళం వేసి వెళ్లిపోయారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ మామడ ఎస్సై అశోక్

**మన దునియా,నిర్మల్ జిల్లా మామడ:మార్చి 26**



నిర్మల్ జిల్లా మామడ పోలీస్ స్టేషన్ పై ఏసీబీ అధికారుల దాడులు,రియల్ ఎస్టేట్ సంస్థకు సంబంధించి 40 వేల రూపాయల లంచం డిమాండ్ చేయగా బాధితుని నుండి ఈరోజు 20 వేల రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా దొరికిన ఎస్సై తీగల అశోక్న్

# ఎన్పీడీసీఎల్ పరిధిలో సరికొత్త రికార్డు - 6457 మెగావాట్ల గరిష్ట విద్యుత్ డిమాండ్ నమోదు

**మన దునియా,వరంగల్:మార్చి 26**



తెలంగాణ నార్దర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ పరిధిలో విద్యుత్ వినియోగం సరికొత్త చారిత్రక గరిష్ట స్థాయిని అందుకుందని సంస్థ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి వెల్లడించారు. గురువారం నాడు సంస్థ పరిధిలో ఏకంగా 6,457 మెగావాట్ల అత్యధిక విద్యుత్ డిమాండ్ నమోదైందని, ఇది సంస్థ చరిత్రలో ఇప్పటివరకు నమోదైన అత్యధిక గరిష్ట డిమాండ్ అని ఆయన తెలిపారు.ఇటీవల అంటే గత మార్చి 3, 2026 నాడు నమోదైన 6,441 మెగావాట్ల రికార్డు డిమాండ్ సంఖ్యను అధిగమిస్తూ, నేటి తేదీన మరో 16 మెగావాట్ల అదనపు డిమాండ్‌తో కొత్త మైలురాయిని చేరుకున్నట్లు సీఎండీ పేర్కొన్నారు. ఈ విజయం కేవలం సంఖ్యల పరంగా మాత్రమే కాకుండా, సంస్థ నిర్వహణ సామర్థ్యానికి, వినియోగదారులకు అందిస్తున్న మెరుగైన, నాణ్యమైన, నిరంతర విద్యుత్ సరఫరాకు నిదర్శనమని ఆయన స్పష్టం చేశారు.

డిమాండ్ పెరుగుదలకు కారణాలు:

వేసవి కాలం ఆగమనంతో పాటు రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు విద్యుత్ వినియోగం భారీగా పెరగడానికి ప్రధాన కారణమని సీఎండీ వివరించారు. తెలంగాణలో ప్రస్తుతం గరిష్ట ఉష్ణోగ్రతలు 36 డిగ్రీల సెల్సియస్‌కు పైగా నమోదవుతున్న నేపథ్యంలో ఇళ్ళు, వ్యాపార సముదాయాలు, పరిశ్రమలు, వ్యవసాయ పంపుసెట్లు అన్ని రంగాల్లో విద్యుత్ వినియోగం పెరుగుతోందని తెలిపారు. ముఖ్యంగా గృహ వినియోగదారుల వద్ద ఏసీలు, కూలర్లు, ఫ్యాన్ల వాడకం అనూహ్యంగా పెరగడం ఈ రికార్డు డిమాండ్‌కు దోహదపడిందని పేర్కొన్నారు.

నిర్విరామ సరఫరాకు సంస్థ సంసిద్ధత:

డిమాండ్ ఎంత పెరిగినప్పటికీ వినియోగదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయడమే తమ లక్ష్యమని సీఎండీ స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో సంస్థ ఈ క్రింది చర్యలు చేపట్టిందని తెలిపారు:సబ్‌స్టేషన్ల బలోపేతం: ట్రాన్స్‌ఫార్మర్లు, ఫీడర్ లైన్లు, సబ్‌స్టేషన్ల సామర్థ్యం పెంచడానికి తగిన నిర్వహణ పనులు ముందే పూర్తి చేయడం జరిగింది.

24x7 నిఘా వ్యవస్థ: విద్యుత్ సరఫరాలో ఏ చిన్న సాంకేతిక సమస్య తలెత్తినా వెంటనే స్పందించేందుకు రౌండ్-ది-క్లాక్ నిఘా బృందాలు మోహరించడం జరిగింది.

ఆపత్కాల స్పందన బృందాలు: ఏ ప్రాంతంలో విద్యుత్ అంతరాయం ఏర్పడినా కనీస సమయంలో పునరుద్ధరించేందుకు అత్యవసర బృందాలు సన్నద్ధంగా ఉన్నాయి.వేసవిలో అంటే ఏప్రిల్--మే నెలల్లో డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉందని సీఎండీ అంచనా వేశారు. అయినప్పటికీ, సంస్థ ఇప్పటికే పూర్తి స్థాయిలో సన్నద్ధమైందని, ఈ విద్యుత్ డిమాండ్‌ను అవలీలగా అందుకోగలమని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. వినియోగదారులకు నాణ్యమైన సరఫరా అందించడమే తమ సంకల్పమని స్పష్టం చేశారు.ఈ రికార్డు సాధన ఎన్పీడీసీఎల్ సిబ్బంది అకుంఠిత కృషికి, సంస్థ నిర్వహణ నైపుణ్యానికి నిదర్శనమని సీఎండీ వరుణ్ రెడ్డి అభినందించారు. వినియోగదారుల సంతృప్తి మరియు సేవా నాణ్యతే తమ అగ్ర ప్రాధాన్యత అని, ఆ దిశగా సంస్థ నిరంతరం కృషి చేస్తుందని ఆయన వివరించారు .

# సంగెం పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన వరంగల్ సిపి





**న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని బాధితుల్లో కలిగించాలి**

**మన దునియా,వరంగల్:మార్చి 26**



వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ గురువారం సంగెం పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న కమిషనర్‌కు సంగెం అధికారులు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలకగా, ముందుగా సీపీ పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, స్టేషన్ ఆవరణలో మామిడి మొక్కను నాటారు,అనంతరం సీపీ పోలీస్ స్టేషన్‌ను సమగ్రంగా పరిశీలించిన కమిషనర్, స్టేషన్ పరిధిలోని గ్రామాలు, ప్రజల జీవన విధానం, స్థానికంగా జరుగుతున్న నేరాలు, రౌడీ షీటర్లు, అనుమానితులపై వివరాలను ఇన్స్‌పెక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. అలాగే పోలీస్ సిబ్బంది పనితీరు, బీట్ వ్యవస్థ, పెట్రోలింగ్, రికార్డుల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు.అనంతరం స్టేషన్‌లో నమోదు అయిన కేసులు, పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టుకు సంబంధించిన అంశాలపై రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి బాధితుడికి న్యాయం జరుగుతుందనే నమ్మకం కలిగేలా పనిచేయాలని సూచించారు. ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని, విధి నిర్వహణలో అలసత్వం లేకుండా, పారదర్శకంగా సేవలు అందించాలని తెలిపారు. ప్రజల విశ్వాసం పొందే విధంగా పోలీసులు తమ విధులను నిర్వర్తించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, మామూనూర్ ఏసీపీ వెంకటేష్, పర్వతగిరి సిఐ రాజగోపాల్, సంగెం ఎస్. ఎస్. ఐ వంశీ కృష్ణతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# హుజురాబాద్ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**అధ్యక్షుడిగా కేసరి శేషయ్య విజయం**

**మన దునియా ప్రతినిధి కమలాపూర్ బచ్చల శ్రీకాంత్**

హుజురాబాద్,స్థానిక బార్ అసోసియేషన్ 2026-27 సంవత్సరానికి గాను నూతన కార్యవర్గ ఎన్నికలు గురువారం (మార్చి 26) ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. మొత్తం 125 మంది సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకోగా, ఎన్నికల అధికారులు జోజుల ప్రవీణ్ కుమార్, గురాల వెంకట్ కుమార్, బాగోతు కుమారస్వామి ఫలితాలను వెల్లడించారు. ?విజేతల వివరాలు... అధ్యక్షుడుగా కేసరి శేషయ్య (63 ఓట్లు) తన సమీప ప్రత్యర్థి శంకర్ కనుకుంట్ల పై విజయం సాధించారు. ప్రధాన కార్యదర్శిగా పాక జ్యోత్స్న దేవి 85 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు. ఉపాధ్యక్షుడుగా రాజేష్ పిట్టాల (84 ఓట్లు), జాయింట్ సెక్రటరీగా యెంగాల లింగమూర్తి (47 ఓట్లు), ?క్రీడా & సాంస్కృతిక కార్యదర్శిగా మోరే కళ్యాణ్ (74 ఓట్లు), జూనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా యాస్మిన్ (66 ఓట్లు) వచ్చాయి. ?ఎన్నికలు అత్యంత పారదర్శకంగా, ప్రశాంతంగా ముగియడంతో నూతన కార్యవర్గాన్ని పలువురు న్యాయవాదులు అభినందించారు.





మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

# బీసీ విద్యార్థులందరికీ పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వాలి






**బిసి కమీషన్ చైర్మన్ ని కలిసిన బీసీ నాయకులు**

**మన దునియా,వరంగల్:మార్చి 26**

బీసీ విద్యార్థులకు ఇచ్చే ఫీజు రియంబర్స్మెంట్ పై ఆంక్షలు ఎత్తివేసి పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించాలని, తెలంగాణ రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన వర్గాలైన సంచార జాతుల సంక్షేమం కోసం సంచార జాతుల కార్పొరేషన్ ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వానికి సూచనలు చేయాలని బీసీ నాయకులు డాక్టర్ తిరునహరి శేషు బుట్టి శ్యామ్ యాదవ్ ధారబోయిన సతీష్ పులి శ్రీనివాస్ గౌడ్ లు తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ కి విజ్ఞాపన పత్రం అందజేసినారు. వరంగల్ పర్యటనలో భాగంగా బీసీ కమిషన్ చైర్మన్, కమిషన్ సభ్యులను కలిసి బిసి ల సమస్యలను కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. శాసనసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన కామరెడ్డి బీసీ డిక్లరేషన్ లో ప్రకటించిన హామీలను ప్రభుత్వం నెరవేర్చడం లేదని కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. కమిషన్ చైర్మన్ హామీ ఈ సందర్భంగా బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ మాట్లాడుతూ 50 కులాలను కమిషన్ సంచార జాతులుగా ప్రకటించిందని వారి సంక్షేమానికి బోర్డు లేదా కమిషన్ ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వానికి సూచన చేస్తామని, బిసి విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ పై ఉన్న ఆంక్షలు ఎత్తివేసి బీసీ విద్యార్థులకు కూడా పూర్తి ఫీజులు చెల్లించే విధంగా కమిషన్ కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.

# ఇంద్రాణి జూనియర్ కళాశాల విద్యార్థిని ఘనత

**ఐఐటీ ముంబైలో నిమ్మల పూజితకు సీటు.**
**జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలో 1152వ ర్యాంకుతో సత్తా చాటిన పూజిత.**

**మన దునియా,హైదరాబాద్ మార్చి 26**

గ్రామస్థాయి నుంచి గ్లోబల్ ఐఐటీ దాకా: ఇంద్రాణి కళాశాల ఆణిముత్యం 'నిమ్మల పూజిత' ఘన విజయం.ప్రతిభకు పేదరికం అడ్డుకాదు.. సరైన శిక్షణ ఉంటే ఆకాశమే హద్దు.దీనికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది మన బోడుప్పల్ ఇంద్రాణి జూనియర్ కళాశాల విద్యార్థిని నిమ్మల పూజిత.కళాశాల స్థాపించిన నాటి నుండి ఎందరో ప్రతిభావంతులను సమాజానికి అందించిన ఇంద్రాణి కుటుంబం, నేడు పూజిత సాధించిన జాతీయ స్థాయి విజయంతో మరో చారిత్రాత్మక మైలురాయిని అధిగమించింది. 2022-2024 విద్యా సంవత్సరంలో మన కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన పూజిత, ఇటీవల ఐఐటీ ముంబై నిర్వహించిన జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలో 1152వ ర్యాంకు సాధించి, దేశంలోనే అత్యున్నత విద్యాసంస్థలో ఎమ్మెస్సీ చదివే అరుదైన అవకాశాన్ని కైవసం చేసుకుంది. విజయ రహస్యం - ఇంద్రాణి శిక్షణ: గ్రామస్థాయి నేపథ్యం నుండి వచ్చిన విద్యార్థులను సైతం జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో విజేతలుగా నిలబెట్టడమే లక్ష్యంగా ఇంద్రాణి కళాశాల పనిచేస్తోంది. పూజిత సాధించిన ఈ అద్భుత విజయం, మన కళాశాల అందిస్తున్న నాణ్యమైన విద్యకు, అధ్యాపక బృందం యొక్క అంకితభావానికి దక్కిన గౌరవం. చైర్మన్ అభినందనలు: ఈ అద్భుత విజయాన్ని పురస్కరించుకుని, కళాశాల చైర్మన్ శ అలువాల సుదర్శన్ పూజితను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామస్థాయి విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా, గ్లోబల్ లీడర్లుగా తీర్చిదిద్దడమే ఇంద్రాణి కళాశాల ఏకైక లక్ష్యం. పూజిత విజయం మనందరికీ గర్వకారణం. ప్రతి విద్యార్థి పూజితను స్ఫూర్తిగా




తీసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలనీ విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. స్ఫూర్తిదాయక ప్రస్థానం: సాధారణ నేపథ్యం నుండి వచ్చి, ఐఐటీ వంటి ప్రతిష్టాత్మక సంస్థలో సీటు సాధించడం ద్వారా పూజిత మన కళాశాల కీర్తిని దశదిశలా చాటింది. ఈ విజయం మన ఇంద్రాణి జూనియర్ కళాశాల యొక్క విద్యా ప్రమాణాలకు మకుటాయమానంగా నిలుస్తుంది. పూజితకు ఇంద్రాణి కుటుంబం తరపున హృదయపూర్వక అభినందనలు ఆమె భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# బుర్ర భువనేశ్వరి కి నివాళులు అర్పించిన బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ సభ్యులు

**సీనియర్ జర్నలిస్ట్ బుర్ర వేణుగౌడ్ సేవలు అందరికీ ఆదర్శం**
**సమాజ సేవకులు పులి దేవేందర్ ముదిరాజ్**

**మన దునియా,నర్సంపేట:మార్చి 26**

ఇటీవల కాలంలో నర్సంపేట ఏబీఎన్ రిపోర్టర్ బుర్ర వేణు వేణు గౌడ్ పెద్ద కూతురు భువనేశ్వరి అనారోగ్య రీత్యా పరమపదించారు. నేడు పెద్ద కర్మ సందర్భంగా "బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్" వ్యవస్థాపకులు పులి దేవేందర్ ముదిరాజ్ ఽ గౌడుగుల శ్రీనివాస గౌడ్ లు పలువురు స్థానిక వివిధ కుల సంఘాల నాయకులు, జర్నలిస్టు మిత్రులతో కలిసి వేణు గౌడ్ ను పరామర్శించి భువనేశ్వరి చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ... బుర్ర భువనేశ్వరి తల్లిదండ్రులు వేణు విమల లు చేసిన సేవలు మిగతా తల్లిదండ్రులకు ఆదర్శమని,కడు పేదరికం నుండి ఈ స్థాయికి వచ్చిన వేణు గౌడ్ కుటుంబానికి బెస్ట్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్బి కారుపోతుల విజయ్ కుమార్,గౌడ వెల్ఫేర్ సొసైటీ నర్సంపేట ఉపాధ్యక్షులు-ఊడుగుల శ్రీనివాస్,బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సారయ్య,గౌడ అఫీషియల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ అధ్యక్షులు -రామగోనీ సుధాకర్,ఆరేల్లి వేణు, సీనియర్ జర్నలిస్ట్ తాళ్లపల్లి చంద్రమౌళి, మోకు దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్,మోకుదెబ్బ టౌన్ వైస్ ప్రెసిడెంట్ -గొడిశాల గిరినాథ్, సాంబరాతి మల్లేశం,అనిల్, దిలీప్,గుల్లపల్లి వినయ్, మహేష్,కాసాని కుమార్,పెండ్లి ప్రభాకర్,కొప్పుల శేషు,రుద్ర రాజు,వేణు లతో పాటు నర్సంపేట జర్నలిస్ట్ లు, మిత్రులు బంధువులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు



## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**అవగాహన ప్రచార రథాన్ని ప్రారభించిన కలెక్టర్**

**మన దునియా,వరంగల్ జిల్లా,గీసుగొండ:మార్చి 26**

రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.గీసుకొండ మండలం దసరు తండా గ్రామపంచాయతీ పరిధిలోని దసరు తండా, మంగళ తండా గ్రామాలలో ప్రజా పాలన--ప్రగతి 99 రోజుల ప్రణాళికలో భాగంగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం బుధవారం నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ అమృత అధ్యక్షత వహించగా, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాడి రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి వలన కలిగే నష్టాలు, పాడి పశువుల ప్రాధాన్యత మరియు వాటి ద్వారా మానవాళికి కలిగే లాభాలను వివరించారు.జిల్లా పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖాధికారి డాక్టర్ ఎం. బాలకృష్ణ మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి లక్షణాలు మరియు నివారణపై సంక్షిప్తంగా వివరించి, ముందస్తు టీకాలే ఉత్తమ రక్షణ అని రైతులకు సూచించారు.ఈ సందర్భంగా గాలికుంటు వ్యాధిపై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన ప్రచార రథాన్ని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ రథం జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీల్లో పర్యటిస్తూ రైతులకు అవగాహన కల్పించనుంది. ఈ శిబిరంలో పాడి పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వడంతో పాటు, లేగదూడలు మరియు పెద్ద పశు వులకు పురుగుమందులు అందించారు. అదేవిధంగా రైతులకు 75 శాతం సబ్సిడీపై పశు గ్రాస విత్తనాలు పంపిణీ చేశారు.గాలికుంటు వ్యాధి పశువుల పాల ఉత్పత్తిని గణనీయంగా తగ్గించి, రైతులకు ఆర్థిక నష్టం కలిగించే ముఖ్యమైన వ్యాధి. ఈ వ్యాధి వైరస్ ద్వారా వ్యాపించి, ముఖ్యంగా సంకరజాతి పశువుల్లో ఎక్కువగా కనిపిస్తుందని. మార్చి, ఏప్రిల్, ఆగస్టు మరియు సెప్టెంబర్ నెలల్లో ఈ వ్యాధి అధికంగా ప్రబలుతుంది.వ్యాధి నివారణ కోసం పశువులకు ముందుగానే టీకాలు వేయించడం అత్యంత అవసరం. ఈ నేపథ్యంలో గాలికుంటు వ్యాధి నిరోధక ఉచిత టీకాల కార్యక్రమాన్ని మార్చి 10 నుండి ఏప్రిల్ 9, 2026 వరకు నిర్వహిస్తున్నారు. 2030 నాటికి తెలంగాణ రాష్ట్రాన్ని గాలికుంటు వ్యాధి రహిత ప్రాంతంగా ప్రకటించే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు చేపడుతోంది.ఈ కార్యక్రమంలో మొత్తం 115 పశువులకు టీకాలు అందించామని స్థానిక పశువైద్య అధికారి డాక్టర్ గైని శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో గీసుకొండ పశువైద్య అధికారి డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, కొమ్మాల పశువైద్య అధికారి డాక్టర్ గైని శ్రీనివాస్, డాక్టర్ రాధిక, సిబ్బంది చిరంజీవి, సుమన్, చందు, జితేందర్, గోపాల మిత్రులు ఇస్మాయిల్, రమేష్, రైతులు మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## పెట్రోల్, డీజిల్ కొరత లేదు

**వదంతులను నమ్మవద్దు**
**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**




**మన దునియా,వరంగల్:మార్చి 26**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పెట్రోల్, డీజిల్ కొరత లేదని వరంగల్ సీపీ స్పష్టం చేశారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న వదంతుల వల్ల ప్రజలు ఆందోళనకు గురై ఒకేసారి పెద్ద సంఖ్యలో పెట్రోల్ బంకులకు వెళ్లి వాహనాల్లో ఫుల్ ట్యాంక్ నింపించుకుంటున్నారని తెలిపారు.దీంతో అనవసర రద్దీ ఏర్పడి సరఫరా వ్యవస్థకు అంతరాయం కలుగుతున్నదని పేర్కొన్నారు. వరంగల్ కమిషనరేట్ అన్ని పెట్రోల్ బంకుల్లో సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని, సరఫరా నిరంతరంగా కొనసాగుతున్నదని చెప్పారు. ఎటువంటి కొరత పరిస్థితి లేదని స్పష్టం చేశారు. ప్రజలు అవసరానికి మించి ఇంధనం నిల్వ చేసుకోవద్దని, అలా చేయడం వల్ల ఇతరులకు ఇబ్బందులు కలుగుతాయని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మకూడదని, నిర్ధారించని సమాచారాన్ని షేర్ చేయడం ద్వారా గందరగోళం సృష్టించవద్దని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు అప్రమత్తంగా ఉన్నారని, వదంతులు వ్యాప్తి చేయడం లేదా ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.

## మిల్స్ కాలని ఎస్సై సస్పెండ్...

**మన దునియా,వరంగల్ జిల్లా: మిల్స్ కాలనీ:మార్చి 26**

వరంగల్ జిల్లాలోని మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్లో ఎస్.ఐగా విధులు నిర్వహిస్తున్న ఎం. సురేష్ను సస్పెండ్ చేస్తూ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్.ఐపై వచ్చిన ఆరోపణలు అధికారుల విచారణలో రుజువుకావడంతో ఈ చర్యలు తీసుకున్నారు.ఇదే పోలీసు స్టేషన్ లో పనిచేస్తున్న మరో ఎస్సై కూడా సివిల్ విషయాల్లో జోక్యం చేసుకుంటూ.. తన పర్సనల్ నంబర్ నుండి ఫోన్ లు చేస్తూ ఇబ్బందులు పెడుతున్నట్లు సమాచారం



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## చీజ్ ఆరోగ్యానికి ఎంత మంచిదంటే..?



చీజ్ తో తయారు చేసే ఆహార పదార్థాలు ఎంతో రుచిగా ఉంటాయి. ఇంకా అలాగే చీజ్ కూడా మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. చీజ్ ను తగిన మోతాదులో తీసుకోవడం వల్ల మనం చాలా ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఈ చీజ్ ను మితంగా తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. చీజ్ లో క్యాల్షియం చాలా ఎక్కువగా ఉంటుంది. ఇది ఎముకలను ధృడంగా ఇంకా ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. చీజ్ ను తీసుకోవడం వల్ల ఎముకలు గుల్లబారడం ఇంకా ఎముకల పగుళ్లు వంటి సమస్యలు రాకుండా ఉంటాయి. చీజ్ లో ప్రోటీన్ అనేది ఎక్కువగా ఉంటుంది. కండరాలను ఆరోగ్యంగా ఉంచడంలో, దేహ పుష్టికి ప్రోటీన్ అనేది ఎంతో సహాయపడుతుంది. అంతేకాకుండా చీజ్ లో విటమిన్ బి12, విటమిన్ ఎ, ఫాస్పరస్ ఇంకా జింక్ వంటి ఎన్నో పోషకాలు ఉన్నాయి. ఇవి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడంలో, శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలో, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో ఇలా చాలా రకాలుగా సహాయపడతాయి. అలాగే బరువు తగ్గడంలో కూడా చీజ్ మనకు సహాయపడుతుంది. ఈ చీజ్ లో క్యాలరీలు, ప్రోటీన్, కొవ్వు పదార్థాలు ఎక్కువగా ఉన్నప్పటికి దీనిని కొద్ది మోతాదులో తీసుకోగానే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఇంకా చీజ్ ను తీసుకోవడం వల్ల త్వరగా ఆకలి వేయకుండా ఉంటుంది. అందువల్ల మనం ఇతర ఆహారాలను తక్కువగా తీసుకుంటాము. ఇంకా అలాగే కొన్ని రకాల చీజ్ లు ప్రోబయాటిక్స్ ను ఎక్కువగా కలిగి ఉంటాయి. ఇవి పొట్ట ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇంకా జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేయడంలో దోహదపడతాయి. ఈ విధంగా చీజ్ మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని దీనిని తగిన మోతాదులో తీసుకోవడం వల్ల మనం సంపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. కాబట్టి ఖచ్చితంగా చీజ్ ని తినండి. అనేక ఆరోగ్య ప్రయోజనాలని పొందండి.

## బీర్ తాగడం వల్ల కిడ్నీలో రాళ్లు తొలగిపోతాయా?

కిడ్నీలో రాళ్లుంటే బీరు తాగితే కరిగిపోతాయని కొన్ని సార్లు వింటుంటాం. ఇది ఎంత వరకు నిజం. బీర్ రాళ్లను కరిగిస్తుందా, రాళ్ళను పగొలగొట్టి వాటిని బయటకు పంపుతుందా? కానీ ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఇది అతిపెద్ద అపోహ. కిడ్నీ మన శరీరంలో చాలా ముఖ్యమైన భాగం. ఇది మన శరీరంలోని టాక్సిన్స్‌ని తొలగించడానికి పని చేస్తుంది. కిడ్నీలో రాళ్ల వల్ల నొప్పి వస్తోందని, చాలా మంది ఆ రాళ్లను తొలగించుకోవడానికి బీరు తాగడం ప్రారంభిస్తారు. ఇప్పుడు బీర్ తాగడం వల్ల కిడ్నీలో రాళ్ల సమస్య తీరుతుందా అనే ప్రశ్న తలెత్తుతోంది. మరి ఈ విషయంలో అసలు నిజం ఏంటో ఇక్కడ తెలుసుకుందాం. ఇది కేవలం అపోహ మాత్రమేనని నిపుణులు చెబుతున్నారు. దీనికి సంబంధించి శాస్త్రీయ ఆధారం లేదు. అధ్యయనం ప్రకారం, బీర్ ఒక ఆల్కహాలిక్ డ్రింక్. ఇది ఒక మూత్రవిసర్జన, దీనిని తాగినప్పుడు సాధారణం కంటే ఎక్కువ మూత్రం ఉత్పత్తి అవుతుంది, ఇది చిన్న రాళ్లను బయటకు తీయడంలో సహాయపడుతుంది,



అయితే ఇది ఇప్పటివరకు ఏ అధ్యయనంలో నిరూపించబడలేదు, అందుకే డాక్టర్ రోగికి బీర్ తాగమని సలహా ఇవ్వడు. సిఫార్సు చేయబడదు. రోగి కిడ్నీలో రాళ్ళను తొలగించడానికి ప్రయత్నిస్తున్నప్పుడు బీర్ తాగడం ప్రారంభిస్తే, దాని పర్యవసానాలు తీవ్రంగా ఉండవచ్చు, అది వ్యసనానికి గురయ్యే ప్రమాదాన్ని పెంచుతుంది, అయితే ఎక్కువ బీర్ తాగడం వల్ల మీ శరీరంపై ప్రతికూల ప్రభావం చూపే డీహైడ్రేషన్ కూడా వస్తుంది, మీ మూత్రపిండాలు దెబ్బతింటాయి. అయితే, మద్యం ఏ సందర్భంలోనైనా హానికరం. రెగ్యులర్ బీర్ తాగేవారిలో ఆక్సలేట్ కిడ్నీలో రాళ్లు ఏర్పడే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. రక్తాన్ని శుద్ధి చేయడం, మూత్రాన్ని వడపోత చేయడం, తద్వారా వ్యర్థాలను బయటకు నెట్టివేయడం కిడ్నీల పని, అయితే ఆహారంలో క్యాల్షియం, పొటాషియం, మినరల్స్ అధికంగా ఉండటం వల్ల కిడ్నీల నుంచి వ్యర్థ పదార్థాలు పూర్తిగా తొలగిపోవు. తరువాత, ఈ వ్యర్థ పదార్థాలు క్రమంగా పేరుకుపోతాయి మరియు రాళ్ల రూపాన్ని తీసుకుంటాయి, దీనిని వైద్య భాషలో కిడ్నీ స్టోన్ అంటారు.

## వెల్లుల్లి పరిమితి దాటి తింటే అనారోగ్య సమస్యలు తప్పవు

వెల్లుల్లిని ఆయుర్వేదం ప్రకారం సర్వ రోగ నివారిణిగా పిలుస్తారు. ముఖ్యంగా వెల్లుల్లి లేకుండా ఏ భారతీయ వంటకం ఉండదంటే అతిశయోక్తి కానేకాదు. వెల్లుల్లి కేవలం రుచి కోసమే కాకుండా..ఆరోగ్యపరంగా కూడా చాలా లాభదాయకం. ప్రతి భారతీయుని కిచెన్‌లో తప్పకుండా లభించే పదార్ధం వెల్లుల్లి, సాధారణంగా వెల్లుల్లిని తాలింపు కోసం లేదా వంటల రుచి కోసం ఉపయోగిస్తుంటారు. అయితే అంతకుమించిన ఆరోగ్య ప్రయోజనాలు వెల్లుల్లిలో దాగున్నాయి. అందుకే తల్లి చేసే మేలు వెల్లుల్లి కూడా చేయదంటారు. కానీ వెల్లుల్లిని మోతాదుకు మించి తినకూడదంటారు. పరిమితి దాటితే వెల్లుల్లితో అనర్థాలే ఎక్కువ. ఆ వివరాలు మీ కోసం..వెల్లుల్లిని ఆయుర్వేద శాస్త్రంలో ఆరోగ్య ఖజానాగా పిలుస్తారు. ఎందుకంటే వెల్లుల్లిలోని పోషక పదార్ధాలు చాలా ఎక్కువ. ఇందులో విటమిన్ బి1, కాల్షియం, కాపర్, పొటాషియం, ఫాస్పరస్, ఐరన్ వంటి న్యూట్రియంట్లు ఉన్నాయి. అయితే మోతాదు దాటకూడదు. వెల్లుల్లి మోతాదు దాటి తినడం వల్ల ఛాతీలో మంట సమస్య ఏర్పడుతుంది. దీనికి కారణం వెల్లుల్లిలో ఎసిడిక్ కాంపౌండ్ ఎక్కువగా ఉండటం. ఈ మంట చాలా సందర్భాల్లో భరించలేకుండా ఉంటుంది. వెల్లుల్లితో రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. అందుకే లో బీపీ రోగులు వెల్లుల్లి తీసుకోకూడదు. వెల్లుల్లి అతిగా తీసుకుంటే హైపర్ టెన్షన్ సమస్య ఏర్పడవచ్చు. శరీరంలో విపరీతమైన అలసట ఉంటుంది. వెల్లుల్లి స్వభావం వేడి చేసేది కావడంతో వేసవిలో వెల్లుల్లికి దూరంగా ఉండాలి. చలి సంబంధిత సమస్యలున్నప్పుడు వెల్లుల్లి తినడం చాలామందికి అలవాటు. ఆరోగ్యానికి ఎంతమంచిదైనా సరే రోజుకు 1-2 రెమ్మలకు మించి తినకూడదు. అదే పనిగా వెల్లుల్లి తింటే నోటి దుర్వాసన కూడా వస్తుంది.

# ప్రజా వ్యతిరేక పనులను కాంగ్రెస్ ప్రభుత్వం చేయదు..హుజురాబాద్ ఇంచార్జ్,ప్రణవ్






**డంపింగ్ యార్డ్ సమస్యపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం.**
**ఇప్పటికే మంత్రులకు ఉన్నత అధికారుల దృష్టికి ఈ సమస్యపై వివరణ.**
**త్వరలో సీఎంను కలుస్తా,శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తా.**

**మన దునియా ప్రతినిధి కమలాపూర్ బచ్చల శ్రీకాంత్**

ప్రజా వ్యతిరేక పనులను కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏరోజు చేయబోదని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. గత మూడు రోజులుగా డంపింగ్ యార్డ్ రద్దు కోసం అఖిల పక్షం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన దీక్షలకు సంఘీభావం తెలుపుతూ గురువారం రోజున హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన నిరసన దీక్షలో ఆయన పాల్గొన్నారు. కాసేపు వారితో కలిసి దీక్షస్థలిపై కూర్చున్నారు. ఈ సమస్యకు ప్రణవ్ వారధిగా ఉండి పరిష్కారం చూపెట్టాలని అఖిలపక్ష నాయకులు కోరారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ ఇప్పటికే ప్రభుత్వ పెద్దలకు ఈ సమస్యపై వివరించామని ప్రజలకు హాని చేసే ఏ పనిని అయినా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒప్పుకోదని,డంపింగ్ యార్డు వలన ప్రజలకు తలెత్తే సమస్యలను అధికారులకు వివరించామని,వివిధ కార్పొరేషన్,మున్సిపల్ నుండి వచ్చే చెత్త వలన చెడు పరిమాణాలు ఎదురవుతాయని అన్నారు. హుజూరాబాద్ డంపింగ్ యార్డు వద్దని జనాలు నివాసం లేని చోట నిర్మించుకోవాలని సూచించమని అన్నారు. ఈ ప్రతిపాదన 2022 లోనే చేశారని అప్పుడే అప్పటి నాయకులు అడ్డుకుంటే ఈ పరిస్థితి ఉండబోయేదని అన్నారు. ఈ సమస్య పార్టీలకు అతీతంగా సామరస్యంగా హుజూరాబాద్ భవిష్యత్ కోసం కృషి చేయాలని,దీనికోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ కలుస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని,కౌన్సిలర్లు,వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు,ప్రజా సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వాజేడు మండలంలో ఆకస్మికంగా పాఠశాలలని తనిఖీ చేసిన ఏ ఎం ఓ






**మన దునియా, వాజేడు: మార్చి 26**

వాజేడు మండలంలోని జగన్నాధపురం చెరుకూరు పాఠశాల ములుగు జిల్లా ఏఎంవో శ్యామ్ సుందర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు వారితో పాటు ప్యానల్ టీం డి ఆర్ పి మధు ఎం పి యు పి ఎస్ జగన్నాధపురం పాఠశాలలో ఎఫ్ ఎల్ ఎస్ ప్రోగ్రాం అమలవుతున్న తీరును పరిశీలించి విద్యార్థుల యొక్క ప్రగతిని ఒక్కొక్క విద్యార్థిని బోర్డుపై తెలుగు సరళ పదాలు చదివించడం జరిగింది అలాగే గణితంలో కూడా కోరికలు తీసివేతలు భాగారాలు చేయించడం జరిగింది విద్యార్థులందరూ కూడా మంచి సమాధానాలు చెప్పడంతో ఏ ఎం ఓ సంతోషం వ్యక్తం చేశారు శ్యాంసుందర్ రెడ్డి నైపుణ్యాలను మెరుగుపరచడం కోసం ఈనెల 30 31వ తేదీల్లో ములుగులో సామర్థ్య సర్వేను నిర్వహిస్తున్నట్లు చెప్పడం జరిగింది మరియు ఎంపీయుపిఎస్ జగన్నాధపురం టీచర్లను అభినందించి విద్యార్థులకు ఇలాగే చదివేల దృష్టి పెట్టగలరని చెప్పడం జరిగింది వాజేడు మండల విద్యాశాఖ అధికారి తేజవత్ వెంకటేశ్వరరావు జగన్నాధపురం హెచ్ఎం బాలాజీ మరియు సిర్ పి వెంకటేశ్వర్లు పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు

## మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే



శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయి పెరిగినప్పుడు అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంటుంది. ఈ సమస్యలు ముఖ్యంగా ఆర్థరైటిస్, కిడ్నీ సంబంధిత వ్యాధుల రూపంలో కనిపిస్తాయి. అధిక యూరిక్ యాసిడ్ కారణంగా జాయింట్లలో నొప్పులు, వాపులు మొదలవుతాయి. గ్రీన్ కలర్ ఫుడ్స్ దినచర్యలో భాగం చేస్తే ఈ సమస్యను సహజంగా నివారించవచ్చు. పాలకూరలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇందులో ఉన్న మెగ్నీషియం శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. పాలకూరను రోజూ తీసుకోవడం వల్ల శరీరానికి పుష్కలమైన పోషకాలు అందించడమే కాక.. ఆరోగ్యాన్ని కాపాడేందుకు సహాయపడుతుంది. పచ్చి బఠానీలలో ఫైబర్ అధికంగా ఉంటుంది.. ఇది శరీరానికి కావలసిన శక్తిని అందిస్తుంది. వీటిలో ఉన్న యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని డిటాక్స్ చేయడంలో తోడ్పడతాయి. గౌట్ వంటి సమస్యలను తగ్గించడానికి ఈ బీన్స్ చాలా ఉపయోగపడతాయి. గ్రీన్ టీ శరీరంలోని హానికరమైన వ్యర్థాలను బయటకు పంపడంలో సహాయపడుతుంది. ఈ టీలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, ఆహ్లాదకరమైన రుచి యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడంలో తోడ్పడతాయి. ప్రతిరోజూ ఒక కప్పు గ్రీన్ టీ తాగడం వల్ల మంచి ఫలితాలు పొందవచ్చు. సెలరీలో ఉన్న పోషకాలు మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తాయి. ఇది శరీరంలోని వాపును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. యూరిక్ యాసిడ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో ఈ ఆకుకూర సహాయపడుతుంది. అవకాడోలో ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉంటాయి. ఈ పండు శరీరానికి అవసరమైన ఎనర్జీ అందించే ప్రక్రియను మెరుగుపరుస్తుంది. ఇది శరీరంలోని వ్యర్థ పదార్థాలను వెలుపలికి పంపడంలో సహాయపడుతుంది. యూరిక్ యాసిడ్ స్థాయిని తగ్గించడానికి అవకాడో ఉపయోగపడుతుంది. ఆస్పరాగస్‌లో ఫైబర్, ప్యూరిన్లు సమతుల్యంగా ఉంటాయి. ఇది శరీరంలోని హానికరమైన పదార్థాలను తగ్గించడంలో సహాయపడుతుంది. కాబట్టి ఆస్పరాగస్ ను తగిన మోతాదులో తీసుకోవడం మంచిది. గ్రీన్ బీన్స్ లో ప్యూరిన్లు తక్కువగా ఉంటాయి.. అందుకే ఇవి యూరిక్ యాసిడ్ స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# ఏడాదంతా క్రికెట్ జాతర.. 2026-27 సీజన్ షెడ్యూల్ విడుదల



5 టెస్టులు, 9 వన్డేలు, 8 టీ20లు

హైదరాబాద్‌లో ఒక వన్డే, టీ20

ముంబై : భారత క్రికెట్ అభిమానులకు ఈ ఏడాదంతా క్రికెట్ పండుగే. శనివారం నుంచి ఐపీఎల్ ఆరంభమవ్వాల్సి ఉండగా అది ముగిసిన (జూన్‌లో) తర్వాత అంతర్జాతీయ మ్యాచ్‌లతోనూ ఏడాదంతా క్రికెట్ సందడి పంచడానికి బీసీసీఐ షెడ్యూల్ సిద్ధం చేసింది. వచ్చే సెప్టెంబర్ నుంచి మొదలుకాబోయే 2026-27 సీజన్‌లో టీమ్ఇండియా స్వదేశంలో 5 టెస్టులు, 9 వన్డేలు, 8 టీ20లతో అలరించనుంది. ఈ మేరకు బోర్డు 2026-27 హోం సీజన్ షెడ్యూల్‌ను విడుదల చేసింది. జనవరి-మార్చి మధ్య జరుగబోయే ప్రతిష్టాత్మక బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ (బీజీటీ)లో ఐదు టెస్టుల (నాగ్‌పూర్, చెన్నై, గువాహటి, రాంచీ, అహ్మదాబాద్)కు గాను ఈశాన్య రాష్ట్రమైన అసోంలోని బర్సపుర స్టేడియం (గువాహటి) ఆతిథ్యమివ్వనుండటం గమనార్హం. ఈ మైదానం నిరుడు భారత్, దక్షిణాఫ్రికా టెస్టుకు ఆతిథ్యమిచ్చినా మరో మ్యాచ్‌ను దక్కించుకోవడం గమనార్హం. ఇక టెస్టులకు ఆతిథ్యం దక్కకపోయినా హైదరాబాద్ అభిమానులు ఈ బిజీ షెడ్యూల్‌లో ఒక టీ20 (వెస్టిండీస్‌తో), ఒక వన్డే (జింబాబ్వేతో) మ్యాచ్ చూసే అవకాశం లభించింది. వన్డే వరల్డ్ కప్ దృష్ట్యా వన్డేలకు ఎక్కువ ప్రాధాన్యమున్న నేపథ్యంలో మొదట వెస్టిండీస్‌తో సెప్టెంబర్‌లో మూడు వన్డేలు, డిసెంబర్‌లో శ్రీలంకతో మూడు, జనవరిలో జింబాబ్వేతో మూడు వన్డేలు జరుగుతాయి. 2002 తర్వాత జింబాబ్వే జట్టు భారత్‌లో పర్యటించనుండటం ఇదే మొదటిసారి. వన్డేలు మాత్రమే ఆడుతున్న రోహత్, కోహ్లీ ద్వయం అభిమానులకు ఇది శుభవార్తే.

# ఏప్రిల్ 13 నుంచి ఐపీఎల్ రెండో దశ మ్యాచ్‌లు.. సన్‌రైజర్స్‌ను ఢీకొట్టేది ఎవరంటే..!



ఇండియన్ ప్రీమియర్ లీగ్ మరో రెండు రోజుల్లో ఆరంభం కానుంది. తొలి దశ మ్యాచ్‌లకు పది జట్లు సిద్ధమైన వేళ రెండో దశ షెడ్యూల్‌పై నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ రావడం, కెప్టెన్లతో సమావేశం పూర్తవ్వడంతో బీసీసీఐ(దీజజ×) రెండో దశ షెడ్యూల్‌ను ప్రకటించింది. ఏప్రిల్ 13 నుంచి రెండో విడత లీగ్ జరగనుండగా మే 24న జరిగే ఫైనల్‌తో విజేత ఎవరో తేలిపోనుంది. అయితే.. ప్లే ఆఫ్స్ తేదీలను మాత్రం వెల్లడించలేదు.ఐపీఎల్ సందడికి మరో రెండో రోజులే ఉండడంతో బీసీసీఐ గురువారం కీలక ప్రకటన చేసింది. తొలి విడత ఐపీఎల్‌కు కొనసాగింపుగా రెండో దశ షెడ్యూల్‌ను వెల్లడించింది. అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ రావడంతో పాటు పది ఫ్రాంచైజీల కెప్టెన్లతో సమావేశం పూర్తి కావడంతో షెడ్యూల్‌పై కసరత్తు చేసిన బీసీసీఐ గురువారం మ్యాచ్‌ల జాబితా విడుదల చేసింది. ఏప్రిల్ 13 నుంచి రెండో దశ మ్యాచ్‌లు నిర్వహిస్తామని, మే 24న ఫైనల్ ఉంటుందని భారత బోర్డు తెలిపింది.

ఎనిమిది డబుల్ హెడర్స్

రెండో దశలో 12 వేదికల్లో 50 మ్యాచ్‌లు జరుపుతామని బీసీసీఐ పేర్కొంది. వీటిలో ఎనిమిది డబుల్ హెడర్స్ ఉంటాయని, మధ్యాహ్నం 3:30 గంటలకు ఒకటి, రాత్రి 7:30 గంటలకు రెండో గేమ్ ఆడిస్తామని ఫ్రాంచైజీలకు భారత బోర్డు సెక్రటరీ దేవజిత్ సైకియా స్పష్టం చేశాడు. అయితే.. ప్లే ఆఫ్స్ తేదీలను మాత్రం చెప్పలేదు.రెండో దశలో తొలి మ్యాచ్ ఏప్రిల్ 13న సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ మధ్య జరుగనుంది. పంజాబ్ కింగ్స్ జట్టు తమ హోమ్ మ్యాచ్‌లను న్యూ చండీగఢ్‌లో ఆడనుంది. లీగ్ దశలో మూడు మ్యాచ్‌లు ధర్మశాలలో ఉంటాయి. రాజస్థాన్ సొంత గడ్డ అయిన జైపూర్‌లో నాలుగు మ్యాచ్‌లు ఆడుతుంది. డిఫెండింగ్ ఛాంపియన్ ఆర్సీబీ చిన్నస్వామిలో మూడు, రాయ్‌పూర్‌లో రెండు మ్యాచ్‌లు ఆడనుంది.రెండో దశ వేదికలు : హైదరాబాద్, బెంగళూరు, ముంబై, చెన్నై, కోల్‌కతా, ఢిల్లీ, అహ్మదాబాద్, లక్నో, జైపూర్, ధర్మశాల, రాయ్‌పూర్, న్యూ చండీగఢ్.టాటా ఐపీఎల్ 19వ సీజన్ పూర్తి షెడ్యూల్ కోసం కింది లింక్‌పై క్లిక్ చేయండి.

# పాక్‌పై భారత్ జయభేరి



ఢిల్లీ : దక్షిణాసియా ఫుట్‌బాల్ సమాఖ్య (సాఫ్) అండర్-20 చాంపియన్‌షిప్‌లో యువ భారత్ అదరగొట్టింది. మాల్దీవులు వేదికగా జరుగుతున్న ఈ టోర్నీలో భాగంగా గురువారం చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో జరిగిన రెండో లీగ్ మ్యాచ్‌లో భారత్.. 3-0తో దాయాదిని చిత్తుచేసి సెమీఫైనల్ బెర్తును ఖాయం చేసుకుంది.మూడో నిమిషంలోనే విశాల్ యాదవ్ తొలి గోల్ చేయగా 64వ ని.లో రిషి సింగ్ రెండో గోల్ కొట్టాడు. 84వ ని.లో ప్రశన్ మరో గోల్ కొట్టి ఆధిక్యాన్ని అందించాడు.

## కుర్రాళ్లపై కన్ను.. యువ క్రికెటర్ల సత్తాకు పరీక్ష

'వేర్ టాలెంట్ మీట్స్ ఆపార్చ్యునిటీ'.. ఐపీఎల్ ట్యాగ్‌లైన్ ఇది. 18 సీజన్లుగా ఎందరో ప్రతిభావంతమైన క్రికెటర్లు ఈ లీగ్ ద్వారా వెలుగులోకి వస్తే వారిలో కొందరు స్టార్లుగా ఎదుగగా మరికొందరికి అదృష్టం కలిసొచ్చి జాతీయ జట్టుకూ ఆడుతున్నారు. ప్రస్తుతం పది జట్లలో ఉన్న స్టార్ క్రికెటర్లలో ఒకప్పుడు ఐపీఎల్ ద్వారా గుర్తింపుదక్కించుకున్నవారు సగానికంటే ఎక్కువమంది ఉంటారనడంలో అతిశయోక్తేమీ కాదు. నిరుటి సీజన్‌లోనూ పాలబుగ్గల పసివాడు వైభవ్ సూర్యవంశీ, అయూశ్ మాత్రె రూపంలో కొత్తనీరు భారత క్రికెట్‌లోకి రాగా శనివారం నుంచి ప్రారంభంకానున్న 19వ సీజన్‌లోనూ అలా రాణించగల సమర్థులూ ఉన్నారు. వారిలో కొందరి గురించి..

జూనియర్ మిల్లర్ ప్రశాంత్

'డాడీస్ ఆర్మీ'గా గుర్తింపు దక్కించుకుని గత రెండు, మూడు సీజన్లుగా ఆశించిన ఫలితం రాకపోవడంతో రూటు మార్చి యువ క్రికెటర్లపై దృష్టి సారించిన చెన్నై సూపర్ కింగ్స్.. వేలంలో ఏకంగా రూ. 14.20 కోట్లు పెట్టి దక్కించుకున్న కుర్రాడు ప్రశాంత్ వీర్. అమేథీకి చెందిన 20 ఏండ్ల ఈ యువ ఆల్‌రౌండర్.. దేశవాళీ ప్రదర్శనలతో చెన్నై స్కౌట్స్ కంట పడ్డాడు. రవీంద్ర జడేజా మాదిరిగానే స్లో లెఫ్టార్మ్ స్పిన్, ఎడమచేతివాటం బ్యాటింగ్‌తో దుమ్మురేపే ప్రశాంత్.. గత సయ్యిద్ ముస్తాక్ అలీ ట్రోఫీ (స్మాట్)లో అంచనాలకు మించి రాణించాడు. జడేజా స్థానాన్ని ప్రశాంత్ భర్తీ చేస్తాడని సీఎస్‌కే అతడిపై గంపెడాశలు పెట్టుకుంది. 'జూనియర్ మిల్లర్'గా గుర్తింపు పొందిన ప్రశాంత్.. యూపీటీ20 లీగ్‌లో 155 స్ట్రైక్ రేట్‌తో 320 రన్స్ చేయడంతో పాటు 8 వికెట్లూ పడగొట్టాడు.

సిక్సర్ల వీరుడు కార్తీక్

రాజస్థాన్‌కు చెందిన ఈ వికెట్ కీపర్ బ్యాటర్ ఒక సిక్స్ హిట్టింగ్ మిషిన్. వేలంలో సీఎస్‌కే ఇతడికీ రూ.14.2 కోట్లు పెట్టి దక్కించుకుంది. విజయ్‌హజారే ట్రోఫీతో పాటు 2025-26 రంజీ సీజన్‌లో అత్యధిక సిక్సులు కొట్టినవారిలో ఈ కుర్రాడూ ఉన్నాడు. వేలంలో అతడి కోసం ఐదు ఫ్రాంచైజీలు పోటాపోటీగా బిడ్ వేశాయంటే మనోడి టాలెంట్ ఏంటో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటిదాకా 11 టీ20 ఇన్నింగ్స్‌ల్లో 28 సిక్సులు కొట్టిన కార్తీక్ స్ట్రైక్ రేట్ 162.92గా ఉంది. ఈ కుర్రాడు గనుక కుదురుకుంటే చెన్నైకి మరో రైనా దొరికినట్టేనన్న వాదనలు ఇప్పటికే మొదలయ్యాయి.

బారాముల్లా ఎక్స్‌ప్రెస్ నబీ

ఇటీవల కాలంలో దేశవాళీల్లో బాగా వినిపిస్తున్న పేరు నబీ. ఈ జమ్మూకశ్మీర్ పేసర్ కొద్దిరోజుల క్రితం ముగిసిన రంజీ సీజన్‌లో ఏకంగా 60 వికెట్లు పడగొట్టి తన జట్టు చరిత్రాత్మక రంజీ ట్రోఫీ టైటిల్ గెలవడంలో కీలకపాత్ర పోషించాడు. నబీని వేలంలో ఢిల్లీ క్యాపిటల్స్ రూ. 8.40 కోట్లకు సొంతం చేసుకుంది. టీమ్ఇండియాలో షమీ స్థానాన్ని భర్తీ చేస్తాడని భావిస్తున్న నబీ గనుక ఈ ఐపీఎల్ సీజన్‌లో మెరిస్తే అతడికి జాతీయ జట్టులో చోటు అధికారికంగా ఖాయమైనట్టే!

నయా స్పీడ్‌గన్ నమన్ భారత జట్టుకు లెఫ్టార్మ్ పేసర్ల కొరత ఎప్పట్నుంచో ఉంది. జహీర్ ఖాన్, ఆశిష్ నెహ్రా తర్వాత చాలా రోజులకు పంజాబ్ పేసర్ అర్ష్‌దీప్ సింగ్ జట్టులోకి వచ్చాడు. అతడి మార్గంలోనే యువ పేసర్ నమన్ తివారి సత్తాచాటుతున్నాడు. 2024 అండర్-19 ప్రపంచకప్ ద్వారా వెలుగులోకి వచ్చిన నమన్.. ఆ టోర్నీలో ఆరు మ్యాచ్‌ల్లో 12 వికెట్లు పడగొట్టాడు. యూపీ టీ20 లీగ్‌లో అతడు పది మ్యాచ్‌ల్లో 19 వికెట్లు పడగొట్టి ఐపీఎల్ ఫ్రాంచైజీల దృష్టిని ఆకర్షించాడు. 145 కిలోమీటర్ల వేగానికి తగ్గకుండా బౌలింగ్ చేయడం అతడి ప్రత్యేకత. అందుకే వేలంలో లక్నో జట్టు అతడికి కోటి రూపాయల ధరకు దక్కించుకుంది. నమన్ గనుక సత్తాచాటితే టీమ్ఇండియాకు మరో లెఫ్టార్మ్ పేసర్ దొరికినట్టే!

దహియా.. దంచుడే ఈ సీజన్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్‌కు ఆడబోతున్న తేజస్వి దహియా మరో చిచ్చరపిడుగు. వికెట్‌కీపర్ బ్యాటర్ అయిన ఈ ఢిల్లీ కుర్రాడు.. బరిలోకి దిగాడంటే బౌలర్లకు బడితపూజే. ఢిల్లీ ప్రీమియర్ లీగ్ నిరుటి ఎడిషన్‌లో 10 ఇన్నింగ్స్‌ల్లోనే అతడు ఏకంగా 190 సగటుతో 339 రన్స్ సాధించాడు. ఆ సీజన్‌లో దహియా 29 సిక్సులు బాది టోర్నీలో అత్యధిక సిక్సులు కొట్టినవారిలో రెండో స్థానంలో ఉన్నాడు. స్మాట్‌లోనూ మనోడి విన్యాసాలు మామూలుగా లేవు. ఆ టోర్నీలో అతడి స్ట్రైక్‌రేట్ అయితే 278.94గా నమోదైంది. ధోనీని ఆరాధించే ఈ ఢిల్లీ సంచలనం కేకేఆర్‌కు ఎలాంటి మెరుపులు మెరిపిస్తాడో చూడాలి.



మన దునియా
RNI Number
TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం



## 'పెద్ది' షూటింగ్‌లో చరణ్ కంటికి గాయం.. సర్జరీ చేసిన డాక్టర్ గురించి చిరంజీవి భావోద్వేగ ట్వీట్

బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'పెద్ది' సినిమా షూటింగ్‌లో ఒక యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరిస్తుండగా స్టార్ హీరో రామ్ చరణ్ గాయపడిన సంగతి తెలిసిందే. ఆయన కనురెప్ప పైభాగంలో గాయమైంది. వెంటనే స్పందించిన చిత్ర బృందం ఆయన్ని ఆస్పత్రికి తరలించింది. చరణ్‌కు ప్రముఖ వైద్యులు డాక్టర్ సుధాకర్ ప్రసాద్ చిన్నపాటి శస్త్రచికిత్స నిర్వహించారు.ఈ సర్జరీ విజయవంతంగా పూర్తి కావడంతో చిరంజీవి ఎక్స్ వేదికగా డాక్టర్ సుధాకర్ ప్రసాద్ కు ధన్యవాదాలు తెలిపారు. "డాక్టర్ సుధాకర్ గారు, చరణ్ కనురెప్పపై మీరు సకాలంలో చేసిన నైపుణ్యం కలిగిన సర్జరీ మాకు ఒక ఆశీర్వాదం. మా ఆందోళనను మీ అనుభవం, అంకితభావంతో పూర్తిగా పోగొట్టారు. మీ పనితనం చాలా గొప్పది, అందుకు మేమందరం కృతజ్ఞులం" అంటూ చిరంజీవి పోస్ట్ చేశారు. మరోవైపు, గాయం కంటి లోపల కాకుండా, కనురెప్ప పైన మాత్రమే కావడంతో చూపుకు ఎలాంటి ఇబ్బంది లేదని వైద్యులు స్పష్టం చేశారు. వైద్యుల సూచన మేరకు చరణ్ రెండు రోజులు విశ్రాంతి తీసుకున్నారు. ఈ చిన్న విరామం తర్వాత ఆయన మళ్ళీ ఈరోజు సెట్స్‌లోకి అడుగుపెడుతున్నారు. ఏప్రిల్ 30న సినిమా విడుదలకు ఎలాంటి ఆటంకం ఉండదని నిర్మాతలు ధీమా వ్యక్తం చేశారు.

## బాలకృష్ణకు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్.. ఢిల్లీ సీఎం చేతుల మీదుగా ప్రదానం

ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అరుదైన గౌరవం అందుకున్నారు. భారతీయ చిత్ర పరిశ్రమకు దశాబ్దాలుగా అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ఆయనకు ప్రతిష్ఠాత్మక 'లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్' (జీవితకాల సాఫల్య) పురస్కారం లభించింది. దేశ రాజధాని ఢిల్లీలో బుధవారం ప్రారంభమైన 'అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఢిల్లీ 2026' వేడుకల్లో ఆయన ఈ అవార్డును స్వీకరించారు.ఢిల్లీలోని భారత్ మండపంలో ఘనంగా జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేఖా గుప్తా చేతుల మీదుగా బాలకృష్ణ ఈ పురస్కారాన్ని అందుకున్నారు. బాలకృష్ణతో పాటు సీనియర్ నటి షర్మిలా ఠాగూర్, దివంగత నటుడు ధర్మేంద్రకు కూడా జీవితకాల సాఫల్య పురస్కారాలను ప్రకటించారు. ధర్మేంద్ర తరపున ఆయన కుటుంబ సభ్యులు ఈ అవార్డును స్వీకరించారు. ఈ వేడుకలను ఢిల్లీ సీఎం రేఖా గుప్తా, మంత్రులు కపిల్ మిశ్రా, పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ, నటీమణులు హేమమాలిని, కంగనా రనౌత్, షర్మిలా ఠాగూర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. బాలకృష్ణకు ఈ గౌరవం దక్కడం పట్ల ఆయన అభిమానులు, సినీ ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.






## విడాకులు తీసుకోబోతున్నట్టు వస్తున్న వార్తలపై ప్రియాంక చోప్రా స్పందన!

అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ప్రియాంక చోప్రా, తన వైవాహిక జీవితంపై సాగుతున్న నెగటివ్ ప్రచారానికి ముగింపు పలికారు. నిక్ జోనాస్‌తో ఆమె విడిపోతున్నారంటూ వస్తున్న వార్తలను ఆమె కొట్టిపడేశారు. ఈ వార్తలు కేవలం కల్పితమని... దేశం, మతం, వయసు వంటి అంశాలను సాకుగా చూపి కొందరు విషప్రచారం చేస్తున్నారని ఆమె మండిపడ్డారు.కేవలం ఆరు నెలల పరిచయంతోనే పెళ్లి చేసుకున్నప్పటికీ, తమ మధ్య ఉన్న గౌరవం, నిక్ చూపే నిజాయతీ ఈ ఎనిమిదేళ్ల ప్రయాణాన్ని ఎంతో మధురంగా మార్చాయని ప్రియాంక తెలిపారు. బయటి వ్యక్తుల అభిప్రాయాలు తమ బంధాన్ని ప్రభావితం చేయవని తేల్చి చెప్పారు. తన కుమార్తె మాల్తీ మేరీ ప్రైవసీ విషయంలో తాను చాలా కఠినంగా ఉంటానని స్పష్టం చేశారు. అనుమతి లేకుండా ఫొటోలు తీయడం, సోషల్ మీడియాలో వైరల్ చేయడం వంటివి తనకు నచ్చవని, అందుకే తన బిడ్డ భద్రత కోసం ప్రత్యేక సెక్యూరిటీని ఏర్పాటు చేసుకున్నట్లు వివరించారు. 30 ఏళ్ల వయసులో బాలీవుడ్‌లో టాప్ పొజిషన్‌లో ఉండి కూడా, అన్నీ వదిలేసి హాలీవుడ్‌లో సున్నా నుంచి మొదలుపెట్టడం ఒక పెద్ద సాహసమని ఆమె గుర్తు చేసుకున్నారు. మొదట్లో చిన్న పాత్రలే వచ్చినప్పటికీ, పట్టుదలతో ముందుకు సాగానని... ఇప్పుడు తనకు నచ్చిన ప్రాజెక్టులను ఎంచుకునే స్థాయికి చేరుకున్నానని గర్వంగా చెప్పారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2O23/85680, Cel1 No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com